జగదాంబాదేవి ఆలయాల వార్షికోత్సవం

బోథ్, ఫిబ్రవరి 13: ఖండిపల్లె, రఘునాథ్‌పూర్ గ్రామాల్లో మంగళవారం జగదాంబాదేవి ఆలయాల వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. సేవాలాల్ మహారాజ్, జగదాంబాదేవి విగ్రహాలకు అభిషేకం చేశారు. భోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. మేకలు, కోళ్లు బలిచ్చి, విందు భోజనాలు ఏర్పాటు చేసుకున్నారు. పూజా కార్యక్రమాల్లో అందూర్, మందబొగుడ మాజీ సర్పంచ్‌లు ఆడె అంగూరిబాయి, ఆడె చాంగుబాయి, గులాబ్‌సింగ్, రమేశ్ పాల్గొన్నారు.

సేవతోనే గుర్తింపు

మాజీ సర్పంచ్ సురేందర్‌యాదవ్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ

బోథ్, ఫిబ్రవరి 13: ప్రజాప్రతినిధులు సేవ చేస్తేనే మంచి గుర్తింపు లభిస్తుందని బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో పాలకవర్గానికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సర్పంచ్ సురేందర్‌యాదవ్‌తో పాటు వార్డు సభ్యులను ఎంపీపీ, ఈవో అంజయ్యలు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ఐదేళ్ల పదవీ కాలంలో సర్పంచ్‌తోపాటు పాలకవర్గ సభ్యులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించారన్నారు. వార్డు సభ్యులు గంగయ్య, వెంకటేశ్, వినయ్, లక్ష్మి, అపర్ణ, గంగామణి, షేక్ షాకీర్, తుకారాం, గోపి, లక్ష్మి, గిరీశ్, తస్లీమాబేగం, బీఆర్ఎస్ కన్వీనర్ నారాయణరెడ్డి, ఆత్మ చైర్మన్ మల్లెపూల సుభాష్ పాల్గొన్నారు.

సమ్మెను సక్సెస్ చేయాలి

ఇచ్చోడ, ఫిబ్రవరి 13: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16వ తేదీన గ్రామీణ బంద్‌ను నిర్వహిస్తున్నామని, దీనిని ప్రజలు విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి కల్లపల్లి గంగయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమ్మె పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్కీం, ఆశ వర్కర్లు, వివిధ ప్రభుత్వ రంగాల్లో పని చేస్తున్న స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు చేయాలని డిమాండ్ చేశారు. రూ.10 వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

'విటమిన్-ఏ'ను వేయించాలి..

ఇచ్చోడ, ఫిబ్రవరి 13: ఐదేండ్లలోపు ఉన్న తమ పిల్లలకు విటమిన్–ఏ ద్రావణాన్ని వేయించాలని తల్లిదండ్రులకు డాక్టర్ సాగర్ సూచించారు. మండల కేంద్రంలోని సుభాష్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం విటమిన్–ఏ ద్రావణ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుడు మాట్లాడుతూ.. ఈనెల 13 నుంచి 19వ తేదీ వరకు ప్రతి ఆరోగ్య కేంద్రం, అంగన్‌వాడీ కేంద్రాల్లో వేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ రాజుబాయి, హెచ్ఏ రాథోడ్ కైలాస్ పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షుడి నియామకం

ఇచ్చోడ, ఫిబ్రవరి 13: హ్యూమన్ రైట్స్ హెల్ప్ అసోసియేషన్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఇచ్చోడ మండలంలోని దుబార్‌పేట్ గ్రామానికి చెందిన షేక్ శంషొద్దీన్, ఉపాధ్యక్షుడిగా సిరిచెల్మ గ్రామానికి చెందిన మల్లయ్యను నియమించారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లాకేంద్రంలో రాష్ట్ర హ్యూమన్ రైట్స్ చైర్మన్ సొహెల్ ఖాన్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ లీగల్ స్టేట్ చైర్మన్ సలీం, హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ హైదర్ పాల్గొన్నారు.

పులి దాడి బాధితులకు నష్టపరిహారం

ఇచ్చోడ/గుడిహత్నూర్, ఫిబ్రవరి 13 : వన్యమృగాల దాడిలో పశువులు మృతిచెందగా.. వాటి యజమానులకు మంగళవారం అటవీ శాఖ తరపున నష్టపరిహారం అందజేశారు. ఇటీవల ధమన్‌గూడ, ముత్నూర్ గ్రామాల్లో ఒక ఎద్దు, ఒక దూడ చిరుత దాడిలో మృతి చెందాయి. మంగళవారం ధమన్‌గూడ గ్రామానికి చెందిన పశువు యజమాని కృష్ణకు రూ.23 వేలు, ముత్నూర్ గ్రామానికి చెందిన కేశవ్‌కు రూ.12 వేల చెక్కును ఎఫ్ఆర్‌వో పుండలిక్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వన్యమృగాల దాడిలో పశువులు మరణిస్తే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని, పంచనామా నిర్వహించి పశువుల యజమానులకు నష్టపరిహారం అందిస్తామని తెలిపారు. ఆయన వెంట ఎఫ్ఎస్‌వో భూమన్న, ఎఫ్‌బీవో కృష్ణనాయక్ ఉన్నారు.

రైతుకు చెక్కు అందజేస్తున్న ఎఫ్ఆర్వో టీ పుండలిక్

చెక్కును అందజేస్తున్న కంపెనీ ప్రతినిధులు

రైతు కుటుంబానికి ప్రమాద బీమా అందజేత

భీంపూర్, ఫిబ్రవరి13: భీంపూర్ మండలం అర్లి(టి) గ్రామ తాజా మాజీ సర్పంచ్ గొల్లి రమాబాయి, లస్మన్న దంపతుల కుమారుడు , బీఆర్ఎస్ జిల్లా యువజన విభాగం నాయకుడు వైభవ్‌యాదవ్ ఇటీవలే కారు ప్రమాదం లో మృతి చెందాడు. అయితే వైభవ్ తమ చేనులో ఒక కంపెనీకి చెందిన మందులు వాడడంతో, ప్రమాద బీమా కింద ఆ కంపెనీ ప్రతినిధి శ్రీకాంత్ మంగళవారం అర్లికి వచ్చి వైభవ్ తండ్రి లస్మన్నకు రూ లక్ష చెక్కు అందజేశారు. రైతులు శంకర్, అశోక్, నవీన్ తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పరామర్శిస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న

జైనథ్, ఫిబ్రవరి 13: మండలకేంద్రానికి చెందిన పర్ధాన్ సమాజ్ సీనియర్ నాయకులు మెస్రం రాంచందర్, లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన మడావి వైశాలి, దేవళ్ల సాయికుమార్ ఇటీవలే మృతి చెందారు. మంగళవారం మాజీ మంత్రి జోగు రామన్న ఇరు కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాయకులు ఎస్.లింగారెడ్డి, అడప తిరుపతి, వసంత్‌రావ్, రాములు, గాజేంగుల స్వామి భగత్, గౌతం, దాసరి ప్రభాకర్, మెటిపెల్లి రాజేశ్వర్, సుభాష్ ఉన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 13: ఆదిలాబాద్ రూరల్ మండలంలోని అంకోలి అంగన్‌వాడీ కేంద్రంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జెండర్ స్పెషలిస్ట్ కృష్ణవేణి మాట్లాడుతూ మహిళలకు సంబంధించి సాధికారత సాధించాలంటే వారికి ఉన్న చట్టాలు, హక్కులు తెలిసి ఉండాలన్నారు. మహిళలకు సంబంధించి గృహ హింస, గర్భ నిర్ధారణ, నిరోధక చట్టం, పీసీసీ, యాక్ట్ 1994, బాల్య వివాహం గురించి వివరించారు. అక్షరాస్యత నిపుణుడు నిఖిలేశ్వర్ రెడ్డి, అంకోలి పీఎస్సీ శ్యామల, ఎంపీహెచ్ఎఫ్ కవిత, అంగన్‌వాడీ టీచర్ సునీత పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూ పటేల్

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి13: గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్ తెలిపారు. మండలంలోని గోండ్‌గూడ(ఎస్టీకాలనీ), వడ్డెర కాలనీ, భీంనగర్, ప్రబుద్ధనగర్, సత్వాజీగూడ, మర్కాగూడ, బుర్సన్‌పటార్, పిప్రి గ్రామాలకు మంజూరైన సీసీరోడ్లు, మురుగుకాలువల నిర్మాణానికి మండల నాయకులతో కలిసి ఎమ్మెల్యే మంగళవారం భూమిపూజ చేశారు. బుర్సన్‌పటార్, మర్కాగూడ, సత్వాజీగూడలో అంబేద్కర్, బుద్ధవిగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. జడ్పీటీసీ ఆర్క పుష్పలత, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ముకాడే ఉత్తమ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

ఆదిలాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్

ఎదులాపురం, ఫిబ్రవరి 13: పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక టీటీడీసీ హాల్‌లో సిర్పూర్, ఆసిఫాబాద్, ఖానాపూర్, ఆదిలాబాద్, బోథ్, నిర్మల్, ముథోల్ నియోజకవర్గాలకు చెందిన అధికారులతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ,. పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన అధికారులు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించేందుకు పీవో , ఏపీవో, సెక్టోరల్ అధికారులను శిక్షణలను అందించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉంటాయని, రిసెప్షన్ కేంద్రాలు ఆదిలాబాద్‌లోని సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షిల్ పాఠశాల, సంజయ్ గాంధీ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్నికల సంఘం సూచించిన నియమాలు తప్పకుండా పాటించాలన్నారు. అనంతరం సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఖుష్భూగుప్తా, దీపక్ తివారీ, తదితరులున్నారు.

యాసంగి పంటల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

జిల్లా వ్యవసాయశాఖ ఏడీ పుల్లయ్య

బజార్‌హత్నూర్, ఫిబ్రవరి 13: రైతులు యాసంగి పంటల్లో చీడపీడల నుంచి తగు జాగ్రత్తలు తీసుకొని లాభాలు పొందాలని జిల్లా వ్యవసాయశాఖ ఏడీ పుల్లయ్య సూచించారు. మండలంలోని భూతాయి, గిర్నూర్, బజార్‌హత్నూర్ గ్రామాల్లో సాగు చేస్తున్న శనగ, మక్క, జొన్న పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లాలోని రైతులు అత్యధికంగా శనగ పంటనే పండిస్తున్నారని తెలిపారు. రైతులు యాసంగి సాగులో పండించే పంటలలో వచ్చే చీడపీడల నివారణకు మండలంలోని వ్యసాయ ధికారుల సలహాలు సూచనలు తీసుకొని మందులను పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. ప్రస్తుతం వాతావరణంలోని మార్పుల వలన తెగుళ్లు సోకే అవకాశం ఉందని, కావున తెగుళ్ల నివారణకు మందులను పిచికారీ చేసుకోవాలని ఆయన సూచించారు. ఎప్పటికప్పుడు వ్యవసాయధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ రైతులు ముందుకు సాగాలని కోరారు. అంతకు ముందు మండలంలోని పీఏసీఎస్ కార్యాలయంతో పాటు ఫర్టిలైజర్ దుకాణాలను సందర్శించి రికార్డులను పరిశీలించి యజమానులకు పలు సూచనలు చేశారు. ఏడీఏ శ్రీధర్ స్వామి, వ్యవసాయాధికారి ప్రమోద్‌రెడ్డి, విస్తారణాధికారులు రాము, రమేశ్, సంజీవ్, కృష్ణ పాల్, తదితరులు ఉన్నారు.

నేడు మున్సిపల్ సర్వసభ్య సమావేశం

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 13: ఆదిలాబాద్ మున్సిపల్ సర్వసభ్య సమావేశం ఈనెల 14న ఉదయం 11 గంటలకు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శైలజ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి కౌన్సిల్ సభ్యులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు. సమావేశంలో ఎజెండా అంశాలపై చర్చించడం జరుగుతుందని పేర్కొన్నారు.

26 నుంచి స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 13: హైదరాబాద్‌లో ఈనెల 26 నుంచి మార్చి 3వ తేదీ వరకు స్కౌట్ అండ్ గైడ్స్ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు డీఈవో, బీఎస్జీ చీఫ్ కమిషనర్ ప్రణీత మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు అర్హులని తెలిపారు. ఆసక్తిగల వారు తమ పూర్తి వివరాలను ఈనెల 15లోపు కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. మరిన్ని వివరాలకు జిల్లా కార్యదర్శి స్వామి 6281966588 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

విద్యార్థులకు పోటీలు

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 13: ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని కొలాం ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలురలో మంగళవారం జిల్లాస్థాయి పెయింటింగ్, కవిత్వం, ఉపన్యాసం, పాటల పోటీలు నిర్వహించారు. ఈనెల 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ పోటీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ డైరెక్టర్ దిలీప్‌కుమార్ హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించి వారిలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేలా ఈ పోటీలు ఉపయోగపడతాయని తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు జ్ఞాపిక, సర్టిఫికెట్లు, చెకుముకి సైన్స్ పత్రికలను అందజేశారు. డీఈవో ప్రణీత మాట్లాడుతూ ఈనెల 28న రవీంద్రభారతిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రఘు రమణ, ట్రైబల్ స్పోర్ట్స్ ఆఫీసర్ పార్థసారథి, ఏటీడీవో నిహారిక, అకాడమిక్ కోఆర్డినేటర్ ఆరె భాస్కర్, హెచ్ఎం నారాయణరావు, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి నూతుల రవీందర్, జ్యూరీ మెంబర్‌గా తెలుగు చరణ్‌దాస్, ఏలియా, ఆశన్న, గంగన్న, సంతోష్, వేణు గోపాల్, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

కుష్ఠుపై అవగాహన

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 13: ఆదిలాబాద్ పట్టణంలోని బంగారిగూడ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో కుష్ఠు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లెప్రాసీ అధికారి డాక్టర్ గజానన్ మాట్లాడుతూ కుష్ఠువ్యాధి గురించి వివరించారు. కార్యక్రమంలో అంకోలి డాక్టర్ సర్ఫరాజ్, స్కూల్ ప్రిన్సిపాల్ హమీద తన్వీర్, డీపీఎంవో వామన్‌రావ్, ఎల్టీ రమణచారి, హెల్త్ సూపర్‌వైజర్ బొమ్మెత సుభాష్, కొడప యశోద, సీహెచ్‌వో కృష్ణవేణి, ఆరోగ్యకర్త శ్రీదేవి, ఆశ పుష్ప, వెంకటమ్మ, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాన్ని అలవర్చుకోవాలి

నార్నూర్,ఫిబ్రవరి13: విద్యార్థి దశ నుంచే విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని అలవర్చుకోవాలని వైస్ ఎంపీపీ మర్సివనే యోగేశ్ అన్నారు. మంగళవారం గాదిగూడ మండలం కేంద్రంలోని కేజీబీవీలో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వైస్ ఎంపీపీ పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థునుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ప్రత్యేకాధికారిణి ప్రియాంక, ఉపాధ్యాయులు స్వప్న, విజయలక్ష్మి, జీవిత, ఛాయాకుమారి, సౌజన్య, రూపా, ఉమాదేవి, ధనలక్ష్మి, జన్నాబాయి, విమల, పోషకులు, స్థానిక నాయకులు ఉన్నారు.

వివరాలివ్వాలి

భీంపూర్, ఫిబ్రవరి 13: భీంపూర్ మండల గృహ విద్యుత్ వినియోగదారులు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ పథకం కోసం వివరాలు అందుబాటులో ఉంచాలని ఏఈ కొమ్మవార్ శ్రావణ్‌కుమార్, రీడర్ అనిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్, తెల్ల రేషన్‌కార్డు , మొబైల్ నంబర్లు ,ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తు ప్రతి తమకు రీడింగ్‌కు వచ్చినపుడు ఇవ్వాలని సూచించారు. వివరాలు ఇవ్వకుంటే పథకం వర్తించడంలో ఇబ్బందులు ఎదురవుతాయని వారు గుర్తుచేశారు.

ఆలయాల్లో ఏర్పాట్లు

భీంపూర్, ఫిబ్రవరి 13: ఈ నెల 14 బుధవారం వసంతపంచమి నేపథ్యంలో మండలంలోని కరంజి(టి), అర్లి(టి) రామాలయాలు, నిపాని, పిప్పల్‌కోటి, ధనోరా శ్రీవేంకటేశ్వరాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఆ మేరకు ఆలయకమిటీలు భక్తుల కోసం ఏర్పాట్లు చేశాయి .కాగా సరస్వతీదేవి దర్శనం కోసం భక్తులు బాసరకు తరలివెళ్తున్నారు.

సిరికొండ ఎస్ఐగా నవీన్

ఇచ్చోడ/నేరడిగొండ, ఫిబ్రవరి 13: సిరికొండ ఎస్ఐగా నవీన్ మంగళవారం బాధ్య తలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ శ్రీకాంత్ నేరడిగొండ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. నేరడిగొండలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐలు మాట్లాడుతూ శాంతి భద్రతలకు ప్రజలు సహకరించాలని కోరారు.

గెజిటెడ్ అధికారుల సంఘం సభ్యత్వ నమోదు

ఎదులాపురం,ఫిబ్రవరి13: రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం కేంద్ర కమిటీ సభ్యులు ఏలూరి శ్రీనివాస్‌రావు, సత్యనారాయణ మంగళవారం జిల్లాలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లాకు వచ్చిన వారికి వివిధ శాఖలోని గెజిటెడ్ అధికారులతో ముందుగా సమావేశం నిర్వహించారు. అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సభ్యత్వాన్ని తీసుకొని రాబోవు 15 రోజుల్లో కొత్త కమిటీని ఎన్నుకుంటామన్నారు. అనంతరం జిల్లా కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే కమిటీ సభ్యులు శ్యామ్, పరమేశ్వర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, డాక్టర్లు రాజేశ్వర, కే.రామారావు, జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు కే.శివకుమార్, రాజేందర్‌దేశ్‌పాండే, డాక్టర్.రామారావు రాథోడ్‌ను పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ఎండీ ఆశ్రఫ్ అహ్మద్, భగత్ రమేశ్, శ్రీనివాస్ రెడ్డి, విశ్వమిత్ర, డాక్టర్ రజనీకాంత్ రెడ్డి, డాక్టర్ గజానంద్,బాబూలాల్ రాథోడ్, అనిల్, శ్రీనివాస్, రాజేశ్, సిరాజ్ అలీ, భూమయ్య, రాజేశ్వర్ పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన విద్యార్థి

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 13: జేఈఈ మెయిన్స్‌లో మంగళవారం విడుదలైన ఫలితాల్లో ఆదిలాబాద్ జిల్లా విద్యార్థి ప్రతిభ చూపాడు. జిల్లాకేంద్రంలోని కైలాస్ నగర్‌కు చెందిన రాజేశ్వర్–సునీత దంపతుల కుమారుడు మాదస్తు బిట్టు జనవరి 30న నిర్వహించిన జేఈఈ మెయిన్స్ పరీక్షలో ఆలిండియా వ్యాప్తంగా 96 పర్సంటైల్ సాధించాడు.

గాంధారి ఖిల్లా జాతరకు రావాలి

ఉట్నూర్, ఫిబ్రవరి 12: మంచిర్యాల జిల్లా మందమర్రిలో నిర్వహించే గాంధారిఖిల్లా మైసమ్మ జాతరకు రావాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పుర్క బాపురావుకు మంగళవారం మండల కేంద్రంలో కలిసి నిర్వాహకులు ఆహ్వాన పత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గిరిజన జాతర అయినందున జిల్లా అధ్యక్షుడిని ఆహ్వానించినట్లు తెలిపారు. నాయకులు భార్గవ్, లక్ష్మణ్, రమేశ్ ఉన్నారు.

పీడీఎస్‌యూ జిలా కమిటీ ఎన్నిక

ఎదులాపురం,ఫిబ్రవరి13: పీడీఎస్‌యూ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ.శ్రీకాంత్ తెలిపారు. రెండు రోజులుగా జిల్లా కేంద్రంలోని యాదవ సంఘ భవనంలో పీడీఎస్‌యూ సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే జిల్లా నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నట్లు చెప్పారు. జిల్లా అధ్యక్షుడిగా ఎర్రాజీ హరీశ్, జిల్లా ఉపాధ్యక్షుడు పీ దీపాలక్ష్మి, ప్రధాన కార్యదర్శి మడావి గణేశ్, జిల్లా సహాయ కార్యదర్శి కే దత్తాత్రి, జిల్లా కోశాధికారి ఎం. నాగేందర్, జిల్లా కమిటీ సభ్యులు గేడం నితేశ్, ఎం.శంకర్, కే. పూజ, పీ గిరిజను ఎన్నుకున్నామని తెలిపారు.

ఢిల్లీలో జిల్లా కళాకారుల ప్రదర్శన

ఇచ్చోడ, ఫిబ్రవరి 13: దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించి ఆది మహోత్సవం అనే కార్యక్రమాన్ని దేశ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ప్రారంభించగా ఆదివాసీ నృత్యాలైన గుస్సాడీ, డేంసా నృత్యాలు చేసి ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచారు. దేశం నలుమూలల నుంచి వివిధ ఆదివాసీ కళారూపాలు కూడా ప్రదర్శించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ ఆదివాసీ, పీవీటీజీ తెగల సంక్షేమానికి విద్యా వైద్య ఆరోగ్య రంగాలతోపాటు కళా సాంస్కృతిక రంగాన్ని కూడా ఉన్నత అభివృద్ధికి పెంచేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ కళాకారుడు కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ ఆదివాసుల ఔనత్యాన్ని ఉనికిని విద్య, వైద్య ఆరోగ్య, సాంస్కృతిక రంగాల్లో, ఇతర రంగాల్లో కూడా ఆదివాసులు భాగస్వామ్యమై అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, దీనికి అన్ని విధాలుగా తాము సహకరిస్తామనడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. కళా ప్రదర్శలనకు ఇంత చక్కని అవకాశం లభించడం గర్వకారణంగా ఉందన్నారు. కార్యక్రమంలో డెంసా నృత్య కళాకారులు తిరుపతి, ప్రవీణ్, చరణ్, రవి కిరణ్, నితిన్, దత్తు, గుస్సాడీ నృత్య కళాకారులు సంజీవ్, లక్ష్మణ్, మోతీరాం, దినేష్, డోలు సన్నాయి వాయిద్య కళాకారులు ఆనంద్‌రావ్, గంగారాం, భీంరావ్, మారుతి పాల్గొన్నారు.

ప్రదర్శననిస్తున్న కళాకారులు

డిజిటల్ తరగతుల ప్రారంభం

తాంసి, ఫిబ్రవరి 13: మండలకేంద్రంలో రూ.5 లక్షల నిధులతో నిర్మాణం చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఎంపీ సోయం బాపురావ్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అంతకుముందు ఈనెల 14న అయోధ్యలో రాముడి దర్శనానికి వెళ్లనున్న పలువురిని శాలువాతో సన్మానించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో డిజిటల్ తరగతులను ప్రారంభించారు. ఎంఈవో శ్రీకాంత్, నాయకులు పొచ్చరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాములోరిని దర్శించుకున్న జడ్పీచైర్మన్

ఉట్నూర్, ఫిబ్రవరి 13: అయోధ్య రామమందిరాన్ని మంగళవారం ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ కుటుంబ సభ్యులతో కలిసి మొ క్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామ మందిర నిర్మాణం భవ్యంగా ఉందన్నారు. నాయకులు రాథోడ్ నారాయణ నాయక్, దేవన్న, మాజీ ఎంపీటీసీ రాథోడ్ రమేశ్, ప్రేమ్‌సింగ్ సేవలాల్ ధర్మ ప్రచారక్, కామాజీ, గులాబ్ మహారాజ్ పాల్గొన్నారు.

విద్యార్థులు పట్టు సాధించాలి

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 13: ఇంగ్లిష్ సబ్జెక్టుపై విద్యార్థులు పట్టు సాధించాలని ఆదిలాబాద్ డీఈవో ప్రణీత అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ పట్టణంలోని డైట్ కళాశాలలో ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్పెల్ విజార్డ్ అండ్ డ్రామా పోటీలు నిర్వహించగా, డీఈవో హాజరయ్యారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు డీఈవో బహుమతులను అందించారు. తెలుగు మీడియం విద్యార్థులు ఇంగ్లీష్‌లో రాణించేలా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు సన్మానం

ఎంపీడీవోను సన్మానిస్తున్న ఎంపీటీసీ గాడ్గె సుభాష్

ఇచ్చోడ, ఫిబ్రవరి 13: ఇచ్చోడ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన కే లక్ష్మణ్‌ను మంగళవారం ముక్రా(బీ) ఎంపీటీసీ గాడ్గె సుభాష్ పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు పాండురంగ్, మాజీ కోఆప్షన్ సభ్యులు మహిముద్, సూపరింటెండెంట్ పుష్ప పాల్గొన్నారు.

అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనద్దు

- ప్రొటోకాల్ లేని వ్యక్తి అభివృద్ధి పనులు ప్రారంభించడం సరికాదు..
- బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు చంద్రశేఖర్

బజార్‌హత్నూర్, ఫిబ్రవరి 13